క్లుప్తంగా

డివిజన్‌లో పర్యటన


పనులను పరిశీలిస్తున్న కమిషనర్ శ్రీకాంత్

కోల్‌సిటీ: మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్‌లో మంగళవారం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పర్యటించారు. డివిజన్‌లోని పద్మావతి కాలనీ, కేసీఆర్ కాలనీ, ఆర్టీసీ కాలనీ, చంద్రబాబు కాలనీ, సాయినగర్, టీచర్స్ కాలనీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అప్పటికప్పుడు మురుగు కాల్వలను శుభ్రం చేయించారు. పెరిగిన పిచ్చిమొక్కలను సిబ్బందితో తొలగించారు. డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత, నాయకుడు రాజు పాల్గొన్నారు.

వార్డుల్లో జ్వర సర్వే

సుల్తానాబాద్: పట్టణంలోని 6, 9వ వార్డుల్లో జ్వర బాధితులకు పీహెచ్‌సీ డాక్టర్ అనుదీప్ ఆధ్వర్యంలో మంగళవారం వైద్యసేవలు నిర్వహించారు. మలేరియా, డెంగీ పరీక్షల కోసం రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించినట్లు ఆయన తెలిపారు. బీపీ, షుగర్ పరీక్షలు చేసి మందులు అందజేశారు. మొత్తం74 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. యాదవనగర్ పల్లె వెలుగు డాక్టర్.సింధూజ, సూపర్‌వైజర్ వెంకటరెడ్డి, రోజా, ఏఎన్ఎం సరస్వతి, వార్డ్ ఆఫీసర్ వినోద్, శ్రావణ్ పాల్గొన్నారు.

సీత్లా పండుగ వేడుకలు

పాలకుర్తి: మండలంలోని బామ్లానాయక్ తండా గ్రామపంచాయతీ పరిధి రాజీవ్‌తండాలో గ్రామస్తులు మంగళవారం సీత్లాభవాని పండుగ ఘనంగా నిర్వహించుకున్నారు. బంజారీల ఆరాధ్య దైవమైన సీత్లాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం సమీపంలోని అటవీప్రాంతంలో వనభోజనానికి వెళ్లారు. తండా పెద్ద మనిషి సమ్మయ్య నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ సర్పంచ్ బదావత్ రాజునాయక్, మాజీ ఉప సర్పంచ్ తిరుపతి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: పట్టణంలోని అమర్‌చంద్ కల్యాణ మండపంలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి సహకారంతో నిర్వహించిన శిబిరంలో 140 మందికి పైగా హాజరయ్యారు. 85 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నట్లు గుర్తించారు. మొదటి బ్యాచ్‌లో 44 మందిని బస్సులో రేకుర్తికి తరలించారు. క్యాంపులో రేకుర్తి హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వేల్పుల రమేశ్, సెక్రటరీ రాంకిషన్, ట్రెజరర్ సత్యనారాయణ, రీజియన్ చైర్మన్ వేల్పూరి సంపత్‌రావు, మీల్స్ ఆన్ వీల్స్ కన్వీనర్ జయపాల్‌రెడ్డి, కావేటి రాజగోపాల్, మహేందర్‌రావు, కనకయ్య పాల్గొన్నారు.

పశువైద్యాధికారికి సన్మానం


సన్మానిస్తున్న రైతులు

ఓదెల: మండలంలోని కొలనూర్ పశువైద్యాధికారిగా సేవలు అందించిన మౌనికను స్థానిక రైతులు మంగళవారం సన్మానించారు. కొలనూర్, గోపరపల్లె, ఉప్పరపల్లె, హరిపురం గ్రామాలకు చెందిన రైతులు, గొర్లకాపరులు డాక్టర్‌ను సత్కరించారు. యాదవ సంఘం నాయకులు అమ్ముల బిక్షపతి, చినాల భూమయ్య, ఏడుమ్యాకల శంకర్, జెట్టి ఓదెలు, బావు కుమారస్వామి, బావు కార్తీక్, సిరికుంట్ల శ్రీనివాస్, ఆసరి ఎర్రయ్య, తొట్ల హరీశ్, గొర్రె సాయిలు, పులగొర్ల ఐలయ్య పాల్గొన్నారు.

పత్తిపాకలో ఉచిత వైద్యశిబిరం



ధర్మారం: మండలంలోని పత్తిపాకలో జిల్లా వైద్యాధికారి సూచనల మేరకు మంగళవారం మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. మేడారం పీహెచ్‌సీ వైద్యాధికారి సుష్మిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో 210 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో 140 మందికి డెంగీ, మలేరియా పరీక్షల కోసం రక్త నమూనాలు సేకరించి ల్యాబ్‌కి పంపించారు. వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న వారిని మేడారం పీహెచ్‌సీకి పంపించారు. శిబిరంలో డాక్టర్ అమర్నాథ్, డాక్టర్ లావణ్య, స్వరూప, కిరణ్, యాదగిరి, గౌతం, మలేరియా యూనిట్ అధికారి అంజయ్య, దామోదర్‌రెడ్డి, ఎంపీవో రమేశ్, కార్యదర్శి విజయలలిత, సూపర్‌వైజర్లు జయ, జీవరాణి పాల్గొన్నారు.

ఎన్టీపీసీ బూడిద ఆన్‌లైన్ టెండర్ రద్దు చేయాలి

- ప్రభావిత గ్రామాల సొసైటీలకు కేటాయించాలని ధర్నా


ఎన్టీపీసీ డ్యాం కట్టపై ధర్నా చేస్తున్న ప్రభావిత గ్రామాల ప్రజలు

ఫెర్టిలైజర్‌సిటీ: ఎన్టీపీసీ యాజమాన్యం బూడిదను విక్రయించేందుకు ఆన్‌లైన్ టెండర్ల ద్వారా ఆహ్వానించింది. బూడిద టెండర్లను ప్రభావిత గ్రామాల సొసైటీలకు కేటాయించాలని మంగళవారం గ్రామస్తులు భారీ ఎత్తున ఎన్టీపీసీ డ్యాం కట్టపై ధర్నా చేశారు. గ్రామస్తులు బూడిద పైప్‌లైన్ ధ్వంసం చేసేందుకు ప్రయత్నం చేయగా పోలీసులు అడ్డుకున్నారు. ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్‌కుమార్ మాట్లాడుతూ ధనార్జనే ధ్యేయంగా యాజమాన్యం బూడిదను ఆన్‌లైన్ టెండర్ పద్ధతిలో కేటాయిస్తోందన్నారు. బూడిద ఆన్‌లైన్ టెండర్ విధానాన్ని రద్దుచేసి ప్రభావిత గ్రామాల సొసైటీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నా చేస్తున్న నిర్వాసిత గ్రామస్తులను పోలీసులు అడ్డుకున్నారు. ప్రభావిత గ్రామాల నాయకులతో ఎన్టీపీసీ అధికారులు చర్చలు నిర్వహించారు. బయ్యపు మనోహర్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, బూర్ల శ్రీనివాస్, నల్లా చెంద్రం, పాలడుగుల కనకయ్య, కందుల సతీశ్, బండ రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

హెచ్‌ఆర్‌కు వినతి..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం ప్రాజెక్టుకు సంబంధించిన బూడిదను విక్రయించడానికి టెండర్ ప్రకటించడం వెంటనే మానుకోవాలని ఎల్కలపల్లి మాజీ సర్పంచ్ చిట్టబోయిన రాజ్‌కుమార్ యాదవ్ పర్మనెంట్ టౌన్‌షిప్‌లో ఎన్టీపీసీ రామగుండం హెచ్‌ఆర్ అధికారులకు వినతిపత్రం అందించారు. ఎల్కలపల్లి గ్రామ శివారులోని బూడిదను టెండర్ ద్వారా విక్రయించే ప్రక్రియను రద్దు చేయడంతో పాటు బూడిద చెరువును తరలించాలన్నారు. రిజర్వాయర్‌లోని కొంత స్థలాన్ని బూడిద చెరువుగా మార్చారని ఆరోపించారు. బూడిద చెరువును ఇతర ప్రాంతానికి శాశ్వతంగా తరలించాలని సూచించారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా, కందుల సతీశ్ ఉన్నారు.

భూనిర్వాసితులకు పరిహారం చెల్లింపుపై సమావేశం


సమావేశమైన ఆర్డీవో హనుమా నాయక్

రామగిరి: మండలంలోని లద్నాపూర్ గ్రామంలోని సింగరేణి భూ నిర్వాసితులతో మంథని ఆర్డీవో హనుమా నాయక్ మంగళవారం సమావేశం నిర్వహించారు. లద్నాపూర్‌లోని 283 మంది భూ నిర్వాసితులకు పరిహారం చెల్లింపులపై చర్చలు జరపాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించారు. మంత్రి ఆదేశాల మేరకు తహసీల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. భూనిర్వాసితుల సమస్యల పరిష్కారానికి ఐదుగురితో కమిటీ ఏర్పాటు చేసుకోవాలని, కలెక్టర్‌తో చర్చలకు వీలుందని ఆర్డీవో సూచించారు. కమిటీ ద్వారా సంప్రదింపులకు వీలుంటుదని తెలపగా భూనిర్వాసితులు సానుకూలంగా స్పందించారు. నాయబ్ తహసీల్దార్ మానస, సీనియర్ అసిస్టెంట్ సంపత్, ఆర్ఐ నిహారిక, భూ నిర్వాసితులు వనం రాంచందర్‌రావు, బర్ల శ్రీనివాస్, పొన్నం సత్యనారాయణగౌడ్, బొల్లపల్లి స్వామిగౌడ్ పాల్గొన్నారు.

సౌత్ ఏషియన్ కరాటే చాంపియన్‌షిప్‌లో ప్రతిభ



గోల్డ్‌మెడల్‌తో బాబివర్మ

మంథని: బూటాన్‌లో ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగిన సౌత్ ఏషియన్ కరాటే చాంపియన్‌షిప్ పోటీల్లో జేకేఏ షోటోకాన్ కరాటే మార్షల్స్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థి పైడిపాటి బాబివర్మ గోల్డ్‌మెడల్ సాధించినట్లు కరాటే ఇన్‌స్ట్రక్టర్ కోండ్ర నాగరాజు తెలిపారు. అండర్ 21–60 కిలోల కుమితి విభాగంలో కఠోర శిక్షణ పొందిన బాబివర్మ గోల్డ్ మెడల్ సాధించారు. వచ్చే నెల 23 నుంచి 25 వరకు ఫిలిప్పైన్స్‌లో జరిగే ఏషియన్ కరాటే చాంపియన్‌షిప్‌కి ఎంపికై నట్లు పేర్కొన్నారు. బాబీవర్మను తెలంగాణ కరాటే అధ్యక్షుడు మహేశ్‌కుమార్, ఇండియా కోచ్ కోండ్రు కీర్తన్ అభినందించారు.

క్వార్టర్ల కౌన్సెలింగ్‌కు మరోసారి స్పందన కరువు


కౌన్సెలింగ్‌కు హాజరైన కార్మికుడు

గోదావరిఖని: రోడ్డు విస్తరణలో భాగంగా తొలగించనున్న కార్టర్లలో ఉంటున్న కార్మికుల కోసం ఆర్జీ–1 యాజమాన్యం నిర్వహించిన కౌన్సెలింగ్‌కు స్పందన కరువైంది. ఆర్సీవోఏ క్లబ్‌లో మంగళవారం నిర్వహించిన కౌన్సెలింగ్‌లో స్థానిక శివాజీనగర్, హనుమాన్‌నగర్, గాంధీనగర్‌లో నివాసం ఉంటున్న సింగరేణి ఉద్యోగులు హాజరయ్యారు. ఒక ఉద్యోగి మాత్రమే కౌన్సెలింగ్ ద్వారా క్వార్టర్ తీసుకున్నారు. మిగతా ఉద్యోగులు క్వార్టర్లు బాగాలేవని తిరస్కరించారు. హౌస్ అలాట్‌మెంట్ కమిటీ ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మీనారాయణ, ఎస్టేట్ అధికారి సాంబశివరావు, సీనియర్ పీవో హన్మంతరావు, జూనియర్ ఇన్‌స్పెక్టర్ ఉమేశ్ పాల్గొన్నారు. దీనికి సంబంధించి అంశం హైకోర్టులో ఉండటంతో కౌన్సెలింగ్‌ను చిత్రీకరించారు.

ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి


సన్మానిస్తున్న జీఎంలు ఎన్.రాధాకృష్ణ, ఎల్.వీ.సూర్యనారాయణ

రామగిరి: సింగరేణి సంస్థలో ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలని, ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని, ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎం ఎన్.రాధాకృష్ణ, ఆర్జీ–2 జీఎం ఎల్.వి.సూర్యనారాయణ ఆకాంక్షించారు. కార్పొరేట్ సేఫ్టీ జీఎం కె.గురువయ్య, కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ జీఎం జె.వి.ఎల్.గణపతి 31న ఉద్యోగ విరమణ పొందనున్నారు. కాగా మంగళవారం జీఎం కార్యాలయంలో సన్మానించారు. ఆర్జీ రీజియన్ సేఫ్టీ జీఎం కె.హెచ్.ఎన్.గుప్తా, రెస్క్యూ విభాగం జీఎం శ్రీనివాస్‌రెడ్డి, ఫైనాన్స్ ఏజీఎం పి.శ్రీనివాసులు, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, ప్రాజెక్టు అధికారులు కె.రాజేందర్, ఎన్.రమేశ్, మధుసూదన్, ఏరియా ఇంజనీర్ వై.శేఖర్ బాబు, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి, ఫారెస్ట్ డీజీఎం బానోత్ కర్ణ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం


మాట్లాడుతున్న ధర్మపురి

రామగిరి: సింగరేణి పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతూ కార్మికుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి అన్నారు. ఆర్జీ–3 డివిజన్ ఉపాధ్యక్షుడు కోట రవీందర్‌రెడ్డి అధ్యక్షతన ఓసీపీ–2లో మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. యూనియన్ జనరల్ సెక్రటరీ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే ఓర్వలేక వివిధ యూనియన్ సంఘాలు తప్పుడు ప్రచారాలు చేపట్టాయన్నారు. డిపెండెంట్ ఉద్యోగాల కోసం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబుతో మాట్లాడి 35ఏళ్ల నుంచి 40ఏళ్లకు పెంచినట్లు తెలిపారు. కోట రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్జీ–3 డివిజన్‌లో పనిస్థలాల్లో కార్మికులకు అధునాతన పనిముట్లు, కార్మికులకు మౌళిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. సెంట్రల్ నాయకులు తిరుపతి, దాసు, బ్రాంచ్ సెక్రటరీ సత్రం సమ్మయ్య, పిట్ సెక్రటరీలు రామిండ్ల మనోహర్, కేఎస్.చారి, మండల కొముర‌య్య, బ్రాంచ్ సెక్రటరీ సందెల కుమార్, మద్ది రాజ్‌కుమార్, మంగయ్య, బత్తుల రమేశ్, శ్రీనివాసచారి పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేయాలి


గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ పుట్ట మధు

మంథని: అన్నదాతలందరికీ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో ప్రకటించిన కాంగ్రెస్, అధికారంలోకి వచ్చాక అనేక ఆంక్షలు పెట్టి రైతన్నను ఆగం చేస్తోందని జెడ్పీ మాజీ చైర్మన్, మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు ఆరోపించారు. రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీఆర్ఎస్ శ్రేణులు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్న రీతిలో నిరసన తెలిపారు. స్థానికంగా ఉన్న గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందించారు. అనంతరం పుట్ట మధు విలేకరులతో మాట్లాడారు. ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కుమార్, నాయకులు శంకర్‌గౌడ్, శంకర్‌లాల్, రాజేశ్, ప్రకాశ్‌రెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో సంపూర్ణ ఆరోగ్యం


వైద్య పరీక్షలు చేస్తున్న ఆస్పత్రి సిబ్బంది

కోల్‌సిటీ: ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే, సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని నగర మేయర్ బంగి అనిల్‌కుమార్ అన్నారు. కరీంనగర్ కేంద్రంగా పనిచేస్తున్న వైద్య సంస్థ మెడికవర్ ఆధ్వర్యంలో మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, మున్సిపల్ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్‌తో కలిసి మేయర్ ప్రారంభించారు. శిబిరంలో సుమారు 300 మందికిపైగా మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు గుర్రం కిరణ్ తెలిపారు. ఆసుపత్రి జనరల్ ఫిజీషియన్ నాగరాజు, ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు వేణుగోపాల్, వైద్యులు హర్షిత్ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత కన్సల్టేషన్ సేవలు అందించారు. మెడికవర్ ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కర్ణాకర్, హరీశ్, యూనస్, మున్సిపల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ పాల్గొన్నారు.

సొంత ఖర్చులతో వంతెన ఏర్పాటు



పాలకుర్తి: బామ్లానాయక్ తండాలో అంతర్భాగమైన రాజీవ్ తండాలో 30ఏళ్ల నుంచి సీత్లా పండుగ నిర్వహిస్తున్నారు. కాలువ దాటాలంటే రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఉండేవి. గ్రామస్తుల సమస్య తెలుసుకున్న మాజీ సర్పంచ్ రాజునాయక్ గతేడాది ఇచ్చిన మాటకు కట్టుబడి ఎస్సారెస్పీ కాలువపై వంతెన ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, గ్రామపెద్దలు మధు, పూలచంద్, చందునాయక్, గట్టయ్య, తిరుపతి, సంపత్, సురేశ్, కిషన్, భోజ్యానాయక్, సారయ్య, పున్నంచంద్, యువకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్లు సమయపాలన పాటించాలి

రామగిరి: ప్రభుత్వం చౌకధరల దుకాణాల ద్వారా అర్హులైన పేదలకు అందించే రేషన్‌బియ్యం పంపిణీలో డీలర్లు సమయపాలన పాటించాలని నాయబ్ తహసీల్దార్ యజ్ఞంబట్ల మానస సూచించారు. తహసీల్ కార్యాలయంలో మంగళవారం మండల రేషన్‌డీలర్లతో సమావేశం నిర్వహించారు. ప్రతి నెలా 1వ తేది నుంచి 17వ తేదీ వరకు ఉదయం 7 నుంచి 11గంటల వరకు, సాయంత్రం 4 నుంచి రాత్రి 8గంటల వరకు లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేయాలన్నారు. లబ్ధిదారులకు ఇబ్బందులు తలెత్తకుండా బియ్యం పంపిణీ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. గిర్దావర్ నిహారిక పాల్గొన్నారు.

పాత భవనం తొలగించేందుకు చర్యలు

జ్యోతినగర్: జనావాసాల మధ్య నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ పాఠశాల పాత భవనాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్‌ఖాన్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఐదో డివిజన్ మల్కాపూర్ గ్రామంలో ఉన్న పురాతన భవనాన్ని తొలగించి, నూతన భవనం నిర్మించి అంగన్‌వాడీ కేంద్రానికి కేటాయించాలని డీసీసీ కార్యదర్శి ఎండీ రహీం ఇటీవల కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం అందించారు. సంక్షేమ అధికారి మంగళవారం భవనాన్ని పరిశీలించిన అనంతరం శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించేందుకు తదుపరి చర్యల నిమిత్తం మున్సిపల్ కమిషనర్‌కు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి


మాట్లాడుతున్న ప్రదీప్‌కుమార్

మంథని: దేశవ్యాప్తంగా ఆగస్టు నుంచి ప్రారంభమయ్యే సభ్యత్వ నమోదులో శక్తివంతమైన యువతను పార్టీలో చేర్చుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ కోరారు. మంథనిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో మంగళవారం పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కార్యవర్గ సమావేశాలు జరిగాయని మంథనిలో పెద్దపల్లి జిల్లా కార్యవర్గ సమావేశం చివరిదన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల పక్షాన పోరాటం చేస్తామని పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన గోమాస శ్రీనివాస్ అన్నారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో చేసిన తీర్మానాలపై మండల స్థాయిలో చర్చ జరగాలని, అన్ని మండలాల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్‌రెడ్డి సూచించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కొండపాక సత్యప్రకాశ్, కార్యవర్గ సభ్యులు పర్వతాల్, గొట్టిముక్కుల సురేశ్‌రెడ్డి, హనుమంతుగౌడ్, మాజీ జెడ్పీటీసీలు చల్లా నారాయణరెడ్డి, కందుల సంధ్యారాణి, జిల్లా అధికార ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, నియోజకవర్గ కన్వీనర్లు, కోకన్వీనర్లు, మండల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

సింగరేణి అధికారులపై కేసు నమోదు చేయాలి

రామగిరి: గని ప్రమాదానికి కారకులైన సింగరేణి అధికారులపై కేసు నమోదు చేయాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2 గని ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడు ఉప్పు వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మంగళవారం ఆయన పరామర్శించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, సీనియర్ నాయకులు గోమాస శ్రీనివాస్, చల్ల నారాయణరెడ్డి, గొట్టిముక్కుల సురేశ్, మెరుగు హనుమంతుగౌడ్, క్యాతం వెంకటరమణ, పెద్దపల్లి రవీందర్, ముల్కూరి శ్రీనివాస్, తీగల శ్రీధర్, తోట్ల రాజు, కందుల రమేశ్, అరుణ్ పాల్గొన్నారు.

ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న నాయకులు

గోదావరిఖని: కేంద్రప్రభుత్వ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని వామపక్ష పార్టీల నాయకులు కోరారు. స్థానిక ప్రధాన చౌరస్తాలోని సీఐటీయూ శ్రామిక భవన్‌లో మంగళవారం జరిగిన సదస్సుకు సీపీఐఎం జిల్లా కార్యదర్శి యాకయ్య, సీపీఐ నాయకుడు గోవర్ధన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నేతలు విశ్వనాథ్, మెరుగు చంద్రయ్య హాజరయ్యారు. వారు మాట్లాడుతూ బీజేపీ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే మైనార్టీలు, క్రిస్టియన్లపై దాడులు ఎజెండాగా పెట్టుకుందన్నారు. మత విద్వేషాలు రెచ్చగొడుతోందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, కార్మికులపై దాడులు చేస్తోందని ఆరోపించారు. కొట్లాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 14 గంటలకు పెంచే కుట్ర చేస్తోందని మండిపడ్డారు. నాయకులు ముత్యంరావు, మహేశ్వరి, రామాచారి, బిక్షపతి, లక్ష్మీనారాయణ, అశోక్, సాగర్, సందీప్, ప్రశాంత్, కనకరాజు, ప్రీతం, సూర్య తదితరులు పాల్గొన్నారు.

బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం

గోదావరిఖని: బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం మంగళవారం పలు గనులపై ఘనంగా నిర్వహించారు. బీఎంఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య జెండా ఎగురవేశారు. కేంద్ర కోశాధికారి ఆకుల హరిణ్, ఉపాధ్యక్షుడు కల్రావుల మహేశ్, ఏరియా కార్యదర్శి సాయవేణి సతీశ్, నాయకులు పల్లె శ్రీనివాస్, తాట్ల లక్ష్మయ్య, పెంచాల వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, పోతరాజు భాస్కర్ పాల్గొన్నారు.

ఎన్టీపీసీ రామగుండంలో..

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండంలో మంగళవారం బీఎంఎస్ ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. పర్మినెంట్ టౌన్‌షిప్‌లోని బీఎంఎస్ అనుబంధ ఎన్టీపీసీ కార్మిక సంఘ కార్యాలయంలో యూనియన్ జనరల్ సెక్రటరీ సాగర్‌రాజు పతాకం ఆవిష్కరించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు వడ్డెపల్లి రాంచెందర్‌కు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం తెలిపారు.

సంక్షిప్త వార్తలు

సంక్షేమ పథకాలు చూసి మతిభ్రమిస్తోంది

గోదావరిఖని: కాంగ్రెస్ ప్రవేశపెట్టిన పథకాలను చూసి బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌కు మతి భ్రమిస్తోందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు బొంతల రాజేశ్, మహంకాళి స్వామి విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఆగస్టు 15లోగా రైతుల రుణాలను మాఫీ చేస్తున్నామన్నారు. నాయకులు శ్రీనివాస్, రాజిరెడ్డి, ప్రకాశ్ ఉన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కమాన్‌పూర్: మండల కేంద్రానికి చెందిన రెడ్డి అభిలాష్, కిష్టంపల్లెకు చెందిన గుంజపడుగు నర్సయ్య ఇటీవల మృతి చెందారు. మార్త సుధాకర్ రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. కాగా బాధిత కుటుంబాలను మంగళవారం మాజీ జెడ్పీచైర్మన్ పుట్ట మధు పరామర్శించారు.

ఎక్కువ ధరలకు అమ్మితే జరిమానా

పెద్దపల్లిరూరల్: వస్తువులపై ముద్రించిన ఎమ్మార్పీ ధరల కన్నా ఎక్కువ ధరలకు అమ్మితే జరిమానా విధించి చర్యలు తీసుకుంటామని జిల్లా తూనికలు కొలతల అధికారి విశ్వేశ్వర్ అన్నారు. పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా గల మధ్యాహ్న దుకాణం ఎదుట ఉన్న పర్మిట్‌రూంలో లీటర్ వాటర్ బాటిల్ రూ.20కు అమ్మాల్సి ఉండగా రూ.25 వసూలు చేస్తున్నారంటూ అందిన ఫిర్యాదుపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిబంధనలు పాటించని ఆటోమొబైల్ వ్యాపారికి రూ.5వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు.

భర్త ఇంటి ఎదుట భార్య ఆందోళన

గోదావరిఖని: తనను కాపురానికి తీసుకెళ్లడం లేదని ఓ గృహిణి భర్త ఇంటి ఎదుట మంగళవారం ధర్నాకు దిగింది. స్థానిక గాంధీనగర్‌లోని భర్త ఇంటి ఎదుట బైఠాయించి ఆందోళన చేసింది. కోవిడ్ సమయంలో ఇంట్లో నుంచి వెళ్లగొట్టిన భర్త నాలుగేళ్లు గడిచినా కాపురానికి తీసుకెళ్లడం లేదని వాపోయింది. పోలీసులు ఇరువర్గాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించి కౌన్సెలింగ్ నిర్వహించారు.

పీహెచ్‌సీ వైద్యసిబ్బంది బదిలీ

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్న పలువురు వైద్య సిబ్బంది బదిలీ అయ్యారు. పీహెచ్‌సీ వైద్యాధికారి అశోక్‌కుమార్, సీహెచ్‌వో ప్రతాప్‌రెడ్డి, పీహెచ్ఎన్ గ్రేస్‌మణి, హెల్త్ సూపర్‌వైజర్లు సుమలత, కృపవరం, జూలపల్లి ఏఎన్ఎం వినోద, ఆఫీస్‌బాయ్ అజయ్ ఇతర ప్రాంతాలకు బదిలీ అయ్యారు.

హమాలీలకు కూలి రేట్లు పెంచండి

సుల్తానాబాద్: హమాలీలకు కూలి రేట్లు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ యజమాన్యానికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఫెర్టిలైజర్ సంఘం మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, అగారెడ్డి, హమాలీ సంఘం నాయకులు రమేశ్, శీను, రాజు, అంజయ్య, చంద్రయ్య, రవి, శివ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సుల్తానాబాద్: పట్టణంలోని ఇందిరానగర్ యాదవనగర్, బస్టాండ్, పోలీస్‌స్టేషన్ ఏరియాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ట్రాన్స్‌కో ఏఈ రంగు శంకరయ్య తెలిపారు.

విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి

మంథని: మండలంలోని ఉప్పట్ల శివారులో విద్యుత్ షాక్‌తో ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన ఎరుకల నాగరాజుకు చెందిన ఎద్దు గోదావరి నది సమీపంలో మేత మేస్తుండగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి మృత్యువాత పడింది. ఎద్దు విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.

షీ టీంపై అవగాహన

గోదావరిఖనిటౌన్: స్థానిక విద్యానగర్‌లోని సెక్టార్–2 సింగరేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థినులకు షీ టీంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. షీ టీం ఇన్‌చార్జి సురేశ్, స్నేహలత మాట్లాడారు. ఎవరైనా వెంబడించి అసభ్యకరంగా ప్రవర్తిస్తే షీటీం వాట్సాప్ నంబర్ 6303923700కు సమాచారం అందించాలన్నారు.

ఆర్థికసాయం

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని ఆశన్నపల్లికి చెందిన మంద భాగ్యమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. నిరుపేద కుటుంబానికి చెందిన మృతురాలు పరిస్థితి గురించి మంగళవారం మాజీ సర్పంచ్ మంద వెంకన్న ఎంపీ వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే రూ.5వేల చొప్పున బాధిత కుటుంబ సభ్యులకు మంద వెంకన్న ద్వారా అందించారు.

మండల కేంద్రంలో వైద్యశిబిరం

జూలపల్లి: మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి ఆలయ కమ్యూనిటీ హాలులో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.

మెడికల్ విద్యార్థికి ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న సేవాసమితి సభ్యులు

సుల్తానాబాద్‌రూరల్: మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కొత్తూరి ఆదిత్య ఎంబీబీఎస్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. శ్రీసీతారామ సేవాసమితి ఆధ్వర్యంలో మంగళవారం రూ.10వేలు కుటుంబసభ్యులకు అందించారు. ఆదిత్య చదువు పూర్తి అయ్యేదాకా సంవత్సరానికి రూ.10వేల చొప్పున అందిస్తామని వారు తెలిపారు. సేవాసమితి సభ్యులు చంద్రకళ, చంద్రమౌళి, సుజాత, రమాదేవి, స్వప్న, సరిత, లక్ష్మి, ఆదిత్య తల్లి సంధ్య పాల్గొన్నారు.